www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 26 డిసెంబర్ 2023
5
చిత్తూరు

చిత్తూరులో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

కార్వేటినగరంలో కబడ్డీ ఆడుతున్న అంగన్వాడీలు

మావి గొంతెమ్మ కోర్కెలు కావు

- కార్వేటినగరంలో వినూత్నంగా 'కబడ్డీ'
- కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి - పుంగనూరు, కార్వేటినగరం, యంత్రాంగం

'మేము గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు.. న్యాయమైన సమస్యలనే, మీరిచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నాం..సిఎం జగన్మోహన్‌రెడ్డి మమ్మల్ని పట్టించుకోకపోవడం బాధాకరం' అని అంగన్‌వాడీలు వాపోయారు. పుంగనూరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట 14వ రోజు సోమవారం సమ్మెలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ నేతలు సునంద, సునీత, శంకరమ్మ, లలిత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

– కార్వేటినగరం ప్రాజెక్టు పరిధిలో క్రిస్మస్ రోజైన సోమవారం మూడు మండలాలకు సంబంధించిన అంగన్వాడీలు కబడ్డీ ఆడి తమ నిరసన వ్యక్తం చేశారు. 14 రోజులు పూర్తి కావస్తున్నా ప్రభుత్వం ఎలాంటి చర్చలకు పిలవకపోవడం దారుణమని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి మమత, ఏఐటియుసి రాధమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మె కార్యక్రమంలో కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీ రంగరాజపురం మండలాలకు చెందిన కార్యకర్తలు,హెల్పర్లు పాల్గొన్నారు.

– యాదమరిలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆటపాటలతో సమ్మె కొనసాగించారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు షకీలా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 14 రోజులుగా అంగన్వాడీల సమస్యను పరిష్కారం వైపు ఆలోచించకుండా నిర్బంధముతో సమ్మెను అణచాలని అనుకుంటే సమ్మెను మరింత ఉద్ధతం చేస్తామన్నారు. అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతున్న అంగన్వాడి ఉద్యమంపై దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చి తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, ఐసిడిఎస్ లక్ష్యం నెరవేరడానికి ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. యాదమరి మండలం అంగన్వాడీ అధ్యక్షులు మమత, ప్రభావతి లతోపాటు పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

– చిత్తూరు అర్బన్‌లో సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ పండుగలకు దూరం చేస్తూ పస్తులతో నింపిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్‌సిపి అని ధ్వజమెత్తారు. క్రిస్మస్ రోజు అంగన్‌వాడీలకు జగన్మోహన్‌రెడ్డి కానుక ఇస్తారనుకుంటే, మాటను నిలబెట్టుకునే ధైర్యం లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఎన్ని పండుగలైనా శిబిరంలోనే చేసుకుంటామన్నారు. 26 నుంచి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం ఖాళీప్లేట్లు గరిటలతో శబ్దం చేస్తూ నిరసన వ్యక్తంచేస్తామని, బుధవారం ప్రజాప్రతినిధులకు సామూహిక వినతిపత్రాలు, 28 నుంచి రిలేదీక్షలు చేపడతామన్నారు. నూతన సంవత్సరంలో మూడో తేదీ కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, నాయకురాలు రమాదేవి, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుజని, బుజ్జి,రాధ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేద్దాం : మాజీ ఎమ్మెల్సీ

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-రామకుప్పం: టీడీపీ అధినేత చంద్రబాబు మూడు రోజుల కుప్పం పర్యటనను సమిష్ట కృషితో విజయవంతం చేద్దామని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన పార్టీ నేతలతో సమావేశమై మాట్లాడారు. 28, 29, 30 తేదీల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు కుప్పంలో పర్యటిస్తారని తెలిపారు. ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు రామ్మూర్తి, కృష్ణానాయక్, జయశంకర్, విజయ్‌కుమార్ రెడ్డి, మహమ్మద్ రఫీ, వెంకటాచలం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 26వ తేదీ మంగళవారం నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. తిరుపతి సిఐటియు కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెపై అనేకమార్లు ఇప్పటికే ఆందోళన చేసినా, అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికుల పనిని ప్రశంసించారని, మీరే దేవుళ్లని చెప్పడం తప్ప వారి సమస్యలను మాత్రం పరిష్కరించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 మంది కరోనా బారిన పడి చనిపోతే వారి కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక సాయం చేయలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత పెన్షన్ గ్యారెంటీ చేయాలని, కొన్ని విభాగాల వారికి సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేస్తానన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఒక్కరోజు పారిశుధ్య కార్మికులు విధుల్లోకి రాకపోతేనే చెత్త పేరుకుపోతుందని, వీధిలైట్లు వెలగవని, దోమలకు ఫాగింగ్‌చేసే దిక్కు ఉండదని, రాష్ట్రం మొత్తం స్తంభించిపోతుందన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే రాష్ట్రవ్యాప్తంగా జనం రోగాల బారిన పడతారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిఐటియు నేతలు బుజ్జి, బాలాజీ, పి, మునిరాజా, జయంతి, రవి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో ఎఐటియుసి మున్సిపల్ కార్మికుల గౌరవాధ్యక్షులు డి.మహేష్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును మున్సిపల్ మేనేజర్‌కు సోమవారం అందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: చిత్తూరు రూరల్ మండలంలోని నరసింగరాయనిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువులతో విద్యార్థులు సిల్వర్ జూబ్లీ అద్భుతమైన ఆత్మీయ సమ్మేళనంలో 1995-1996 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు, మంచి క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను బోధించిన 15 మంది గురువులు మా ఉన్నతికి ఎదుగుదలకు ఎంతో కష్టి చేశారని మేము ఇప్పుడు ఎంతో ఉన్నతమైన ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో స్థిరపడి గౌరవప్రదమైనటువంటి జీవన విధానంలో కొనసాగుతున్నామని అందుకు కతజ్ఞతగా ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింగరాయన పేట ఆవరణంలో ఉదయం 10 గంటల నుండి చక్కటి విందు భోజనం, ఆటల పాటలు, ఉపన్యాసాలు, అనుభవాలతో సాయంత్రం 5 గంటల వరకు సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా తృప్తిగా ఉందని అందుకు గురువులను వస్త్రములు, శాలువాలు, జ్ఞాపికలు, చందనమాలలు, మహారాజా కిరీటాలు, స్వీట్ బాక్సులు, డ్రై ఫ్రూట్ బాక్సులుతో ఘనంగా సత్కరించుకోవడం మా అదష్టంగా భావిస్తున్నాము. ఆనాటి అల్లరులను తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. అదే విధంగా కీర్తిశేషులైన ముగ్గురు గురువులు, సాటి విద్యార్థులు, సిబ్బంది ఐదు మందికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పూర్వ గురువులు అయిన ప్రధానోపాధ్యాయులు చిన్న స్వామి నాయుడు, ఉపాధ్యాయులు ఉమాపతి నాయుడు, సుబ్రమనీ నాయుడు, దినకర్ నాయుడు, భాస్కర్ నాయుడు, శ్రీమతి సరోజినీ, శ్రీమతి అమత వల్లి, కష్ణమ నాయుడు, దామోదరన్, శ్రీమతి సుభాషిణి, హరిదాసు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రమేష్ , ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిళ్లు దగ్ధం

- నిరాశ్రయులైన నిరుపేద కుటుంబం

దగ్ధమైన పూరి గుడిసెను చూపుతున్న బాధితులు, ఇన్‌సెట్‌లో బాధితులకు సాయం చేస్తున్న దాత

ప్రజాశక్తి-వెదురుకుప్పం:

అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్ధమైన సంఘటన సోమవారం వెదురుకుప్పం మండలం దిగువపల్లాలు పంచాయతీ వైఎస్సార్ కాలనీలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు.. వైఎస్సార్ కాలనీకి చెందిన సెల్వి దంపతులు పూరి గుడిసెలో నివాసం ఉంటున్నారు. సోమవారం వేకువజామున పొలం పనులపై వెళ్లిన తరువాత పెద్దఎత్తున మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా కాలిబూడిదైంది. సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఉన్న ఇళ్లు కాలిపోవడంతో వారు నిరాశ్రయులైయ్యారు. ఇంట్లోని సామాగ్రి, నగదు కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగివుండొచ్చని భావిస్తున్నారు. నిరాశ్రయులైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

మానవత్వం చాటుకున్న మొబైల్ షాపు అధినేత

పూరి గుడిసె దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబానికి పచ్చికాపలంకి చెందిన శ్రీలక్ష్మీ మొబైల్స్ అధినేత ప్రసాద్ రూ.5వేల ఆర్థిక సాయాన్ని, నిత్యావసరాలను అందించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నగరిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న హరికృష్ణ

కార్వేటినగరంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

ప్రజాశక్తి-నగరి: క్రిస్మస్ పండుగను మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. వేకువజాము నుంచే చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కొత్తదుస్తులు ధరించి ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. ప్రత్యేక ఆరాధనలో పాల్గొని కొవ్వత్తులు వెలిగించి ప్రార్థిం చుకున్నారు. చర్చిలను రంగు రంగుల కాగితా లతోను, విద్యుత్ దీపాలతోను ప్రత్యేకంగా అలం కరించారు. చర్చిఫాదర్లు క్రైస్తవ సోదరులకు సువాక్యములను భోదించారు. జీసస్ పుట్టిన రోజు కేకు ను కట్‌చేసి పలువురికి విందుభోజనం పెట్టారు. ఈ సందర్భంగా వారు ఇళ్లవద్ద ఏర్పాటుచేసుకున్న బాలయేసు పాక, క్రిస్‌మస్ ట్రీలు ఆకర్షణగా నిలిచాయి.

కార్వేటినగరం: ఏసు జననం సర్వ సృష్టికి ఓ శాంతి సందేశమని, ఏసు ఆగమనం మానవాళికి ఓ శాంతి దూత రాక అని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బేతేల్ షారోన్ చర్చిలో ఆదివారం ఫాస్టర్ ఆశీర్వాధం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అతిధిగా ఎంపీపీ దంపతులు హాజరై కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయ వర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, దినకర్, పాస్టర్లు బాబు, హరిబాబు, పలువురు పాల్గొన్నారు.

సోమల: మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి బైబిల్ చదివి వినిపించారు. కందూరులో సర్పంచ్ బాషామసూద్, ఎంపీపీ ఈశ్వరయ్య హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఆర్‌పురం: మండలంలోని డీకే మరిపల్లి గ్రామ చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సోమవారం యువనాయకులు ఆనగంటి హరికృష్ణ పాల్గొన్నారు. పేదలకు నూతన వస్త్రాలు, నిత్యావసరాలను దాదాపు 150కుటుంబాలకు అందజేశారు. సంక్రాంతి తరువాత ఓ పెద్ద పార్టీ నుంచి రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తానని ఆయన మీడియాతో తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, డిఎస్ బాబు, పాస్టర్ ఆబెల్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే

'ఆడుదాం ఆంధ్ర'

- క్రీడా పోటీలకు సర్వం సిద్ధం
- మైదానాల్లో పండుగ వాతావరణం తలపించేలా ఏర్పాట్లు
- 47రోజుల పాటు సాగనున్న ఆటపోటీలు
- సమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

క్రీడలు ఇవీ..
- క్రికెట్
- వాలీబాల్
- బ్యాడ్మింటన్
- కబడ్డీ
- ఖోఖో

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలు మంగళవారం(నేడు) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 26వ తేదీన ప్రారంభమై ఫిబ్రవరి 5వరకు 47 రోజుల పాటు గ్రామ స్థాయి నుంచి మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయి పోటీలు జరగనున్నాయి. జిల్లాలోని 612గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఈ ఆటపోటీలకు సంబంధించి ఇప్పటికే అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. జిల్లా అంతటా 515 క్రీడామైదానాలు ఏర్పాటు చేశారు. మైదానాల్లో కావలసిన సౌకర్యాలను సంసిద్ధమైయ్యాయి. క్రీడలకు అవసరమైన సామాగ్రిని సమకూర్చారు.

జిల్లాలో నమోదు చేసుకున్న క్రీడాకారులు- 1,31,698మంది

వివిధ దశల్లో క్రీడాపోటీలు ఇలా..

- సచివాలయ స్థాయిలో - ఈనెల 26 నుండి జనవరి9 వరకు
- మండల స్థాయిలో - జనవరి 10 నుండి 23 వరకు
- నియోజకవర్గస్థాయిలో - జనవరి 24 నుండి 30 వరకు
- జిల్లా స్థాయిలో - జనవరి 31 నుండి ఫిబ్రవరి 5 వరకు జరగనున్నాయి.

"సందడి వాతావరణంలో క్రీడలు ప్రభుత్వ తలపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలను సమన్వయంతో పూర్తి చేస్తాం. ఇప్పటికే జిల్లా అంతటా ఏర్పాట్లు పూర్తి చేశాం. క్రీడా సామాగ్రి, మైదానాలు, క్రీడాకారులకు అవసరమయ్యే అన్ని సదుపాయాలను సంసిద్ధం చేశాం. క్షేత్ర స్థాయిలో అధికారులు సమర్థవంతంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని అన్ని విధాల సూచనలు చేశాం. సందడి వాతావరణంలో ఆటపోటీలను నిర్వహిస్తాం."

- జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్

ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాల నిర్వహణకు నగరపాలక సంస్థ పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నగర కమిషనర్ డాక్టర్ అరుణ చెప్పారు. "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాల నిర్వహణకు నగరంలో నాలుగు క్రీడా మైదానాలను సిద్ధం చేసినట్లు వివరించారు. కమిషనర్ సోమవారం సాయంత్రం మెసానికల్ మైదానంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు. చిత్తూరులోని మెసానికల్ గ్రౌండ్‌లో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల ఏర్పాట్లను జెడ్పి సీఈవో ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు.

బంగారుపాళ్యం: అందరి సమన్వయంతో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను విజయవంతం చేద్దామని ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సమిష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. క్రీడాకారులు ఈ కార్యక్రమాన్ని గొప్ప అవకాశంగా భావించాలన్నారు.

సోమల: నేడు నిర్వహించబోయే ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు సోమవారం అధికారులు మైదానంలో ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధం చేశారు. మండలంలోని 14పంచాయతీల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో నాగరాజు తెలిపారు.

సదుం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంను జయప్రదం చేయాలని ఎంపీడీవో వరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్టాండు కూడలిలో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. జెడ్పిటీసీ సోమశేఖర్‌రెడ్డి, ఎంఈఓ శ్రీరాములు, ఏపీవో శివశంకర్, సదుం సర్పంచ్ ఉషారాణి, గౌరీకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిసిసిబి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రిపెద్దిరెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: చిత్తూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన సంవత్సరం 2024 క్యాలెండరును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం మంత్రి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంకు దిన దినాభివద్ధి చెందుతూ రైతాంగం నకు బ్యాంకు సేవలను అందుబాటులోకి తెచ్చి దీర్ఘ కాలిక స్వల్పకాలిక రుణ సదుపాయాలను టెక్నాలజీ పరంగా ఇతర బ్యాంకుల లాగే డిసిసిబి కూడా నెఫ్ట్ అర్‌టిజీయస్, ఏటియం, ఐయంపిఎస్, ఈ కామ్ పాస్ లాంటి ఆధునిక ఫండ్ ట్రాన్స్ఫర్ సౌకర్యాలు, కల్పిస్తున్న బ్యాంకు ఇంకా పురోగమించాలని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు ఛైర్మన్ రెడ్డెమ్మ, వైకాపా నాయకులు కృష్ణమూర్తి, బ్యాంకు పాలక వర్గ సభ్యులు కరుణాకరచౌదరి, హరినాథ్‌రెడ్డి, మస్తాన్ సాహెబ్ బాలసుబ్రమణ్యం, బ్యాంకు సిఈఓ మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

వైసీపీ నేత దాష్టీకం

- దారి తగాదాలో రైతులను చితకబాదిన జెడ్పిటీసీ, అనుచరులు
- తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన బాధితులు
- న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులు

ప్రజాశక్తి-గుడుపల్లి:

దారి తగాదాలో వైసీపీ జెడ్పిటీసీ అతని అనుచరులు కలిసి రైతులపై విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటన ఆదివారం సాయంత్రం గుడుపల్లి మండలం వెంకటాపురంలో చోటుచేసుకుంది. బాధిత రైతులు రామప్ప, అతని కుమారులు సోమశేఖర్, బాలరాజు, సోదరుడు బేటప్ప కథనం మేరకు.. మండలంలోని చీకటిపల్లి పంచాయతీ వెంకటాపురం గ్రామంలో జెడ్పిటీసీ కృష్ణమూర్తి తన అనుచరులకు అనువైన రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో రైతుల పొలంగుండా దారి నిర్మించేందుకు యత్నించారు. ఆదివారం తన అనుచరులతో కలిసి జెసీబీతో పనులు ప్రారంభించారు. తమ పొలాల వద్ద రోడ్డు ఏర్పాటు చేయడాన్ని రైతులు ఆక్షేపించారు. పరస్పర వాదోపవాదాలు జరిగాయి. ఆగ్రహించిన జెడ్పిటీసీ అనుచరులతో కలసి విచక్షణారహితంగా దాడిచేసి గాయపరిచారు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధిత రైతులు కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్నారు. అన్యాయంగా అధికారం అడ్డుపెట్టుకొని దౌర్జన్యంతో తమ పొలాల గుండా దారి ఏర్పాటు చేయడానికి యత్నిస్తున్నారని, ప్రశ్నించినందుకు దారుణంగా కొట్టారని బాధితులు ఆసుపత్రిలో మీడియాకు వివరించారు. అన్యాయంగా తన భర్త, కుమారులు, బావపై దాడి చేసిన జెడ్పిటీసీ అతని అనుచరులపై చర్యలు చేపట్టాలని రామప్ప భార్య పద్మమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాధితులకు పలువురి పరామర్శ..

వెంకటాపురం రైతులపై జెడ్పిటీసీ కృష్ణమూర్తి అతని అనుచరులు దాడి చేసిన సంఘటనపై టీడీపీ, జనసేన నాయకులు అమీర్, విజయ్‌కుమార, రామయ్య, నారాయణప్ప తీవ్రంగా ఖండించారు. సోమవారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అవార్డులు అందుకుంటున్న విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ఉపాధ్యాయులు

'విజయ' హైస్కూలుకు నేషనల్ అవార్డులు

ప్రజాశక్తి-పాకాల: మండలంలోని దామలచెరువు విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ టిపిఎల్ ఎడ్యుకే షన్ అండ్ బిజినెస్ మీట్ 2023లో నేషనల్ అవార్డు లు సాధించిందని పాఠశా ల కరస్పాండెంట్ మల్లారె డ్డి సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఢిల్లీలో ఆదివారం జరిగిన టిపిఎ ల్ ఎడ్యుకేషన్ అండ్ బిజినెస్ మీట్ 2023 లో విజయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏకంగా 3 అవార్డులు అందు కుందన్నారు. దీనిలో గ్రహీతలుగా స్కూల్ కరెస్పాండెంట్ బి మల్లారెడ్డి, ఉత్తమ స్కూలు అవార్డ్‌ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి రెడ్డి, ఉత్తమ ప్రిన్సిపల్‌గా అన్సర్, ఉత్తమ టీచర్ గా అవార్డ్ లను అందుకున్నారని తెలిపారు. ఈ అవార్డులను ఫస్ట్ ఇంటర్ నేషనల్ స్కిన్ రేడియోలజిస్ట్ డాక్టర్ అమరేంద్ర సింగ్ చేతుల మీదుగా అందుకున్నారని తెలిపారు.

ఆలయంలో అన్నదానం

మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామ పంచాయతీ అంబేద్కర్ కాలనీలోని ఓం శక్తి అమ్మ వారికి స్థానికులు మాలా ధారణ చేసి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్ముల మ్మ ఆధ్వర్యం లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అములమ్మ మాట్లాడుతూ ఓం శక్తి ఆలయ సందర్భనానికి ఉచితంగా అంబేద్కర్ కాలనీ నుండి ప్రత్యేకంగా బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఓంశక్తి గురు అధ్యక్షులు టి.గంగాధరం స్వామి, కమిటీ మెంబర్లు గోవిందమ్మ, శుభ రత్నమ్మ, జయమ్మ, విజయమ్మ, కీర్తి, రాణమ్మ భక్తులు పాల్గొన్నారు.

రోగులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఆస్పత్రి అడిషనల్ డైరెక్టర్ ప్రవీణ్

కుష్టు రోగులకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు : క్రిస్మస్ సంబరాల్లో భాగంగా ఏర్పేడు లోని డేవిడ్ రీస్ ఆసుపత్రిలో ఆ ఆస్పత్రి అడిషనల్ డైరెక్టర్, ట్రస్టు సెక్రట రీ డాక్టర్ వై ప్రవీణ్ కుష్టు రోగు లకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన ఓపి భవనం వార్డులో అన్ని జబ్బులకు వైద్య సదుపాయాలు అందిస్తు న్నామన్నారు. ఈ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని ఈ సౌకర్యాన్ని చుట్టుపక్కల ప్రాంతాల, గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ 24 గంటలు సిద్ధంగా ఉంటుందని ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. దాదాపు 50 సంవత్సరాల నుంచి అనేక మంది పేద ప్రజలకు సేవలు అందించిన ఆసుపత్రిలో సేవలు అందించడం అదృష్టం అన్నారు.

రోడ్డుకు అడ్డంగా డివైడర్లు ఏర్పాటు చేస్తున్న సిఐ

ఏర్పేడులో ట్రాఫిక్ సమస్యలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు వద్ద సీతారాంపేట నుండి మేర్లపాక వరకు నేషనల్ హైవే బ్రిడ్జ్ కన్స్ట్రక్షన్ వల్ల నిత్యం భారీగా ట్రాఫిక్ అంతరాయంఏర్పడుతోంది. శ్రీకాళహ స్తి శాసనసభ్యులు బియ్యపు మోహన్ రెడ్డి మెగా హైవే కన్‌స్ట్రక్షన్ వారితో మాట్లాడి సీతారాంపేట అండర్ బ్రిడ్జి నుండి మేర్లపాక హెచ్‌పి గ్యాస్ కంపెనీ వరకు మధ్యలో తాత్కాలిక డివైడర్లను ఏర్పేడు సీఐ శ్రీహరి సమక్షంలో ఏర్పాటు చేశారు. ప్రతి వాహనదారుడు బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు సరైన మార్గంలో ప్రయాణించాలని సూచించారు.

ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

నేటి నుండి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయని వైసీపీ మండల కన్వీనర్ కాల్తి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోమవారం తెలిపారు. యువతి, యువకులు ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని వారికి ఏ ఆటలలో నైపుణ్యం ఉందో , క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ, ఆటలలో రాణించాలన్నారు. ఈ క్రీడల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు సాధించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని పారువోలు గ్రామ సశివాలయ పరిధిలో ఎంపీటిసి పుల్లూరు శ్రీదేవి ఆటల మైదానాన్ని జేసిబితో శుభ్రం చేయించారు. అందరూ ఆటలు పోటీల ద్వారా శరీర దారుఢ్యం, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

రూ.8 కోట్లతో రామాపురం రహదారికి మహర్దశ

రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తుడా చైర్మన్

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తుడ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి నియోజక వర్గంలోని తిరుపతి రాయలచెరువు రోడ్డుకు తుడా, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో రూ.8 కోట్ల రూపాయలతో గంగిరెడ్డిపల్లి వరకు డివైడర్లతో కూడిన డబుల్ రోడ్డు ఏర్పాటుకు తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. తుడా నిధులు రూ.4కోట్లు, రోడ్లు భవనాల శాఖ నిధులు రూ.4 కోట్లతో (వేదాంతపురం) బైపాస్ రోడ్డు నుండి గంగిరెడ్డిపల్లి వరకు విద్యుత్ దీపాలు, పచ్చని చెట్లతో సర్వాంగ సుందరంగా డబుల్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు మోహిత్ రెడ్డి తెలిపారు. దీంతో తిరుపతి రూరల్ ఆర్ సి పురం మండలానికి చెందిన ప్రజలకు గుంతల రహదారి సమస్య పరిష్కారమవుతుందని పలువురు ఆనంద వ్యక్తం చేశారు. ఈ డబుల్ రోడ్డు ను రాయల చెరువు వరకు ఏర్పాటు చేస్తే రాయల చెరువుకు వచ్చే పర్యాటకులకు అనువుగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమం లో తుడా, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు జడ్పిటిసి ఢిల్లీ రాణి, మాజీ ఎంపీపీ అత్తూరు. దామోదర్ రెడ్డి, వైసీపీ నాయకులు మూలం చంద్రమోహన్ రెడ్డి, వాసు నాయుడు, ముచ్చెలి ప్రదీప్ రెడ్డి తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, భాను కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ నుంచి ఎస్ఐగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక దండారు వాండ్లపల్లికి చెందిన ఎం పూర్ణ చంద్రిక కాని స్టేబుల్ గా పని చేస్తూ ఇటీవల జరిగిన ఎస్ఐ పరీక్షల్లో నెగ్గి ఎస్ఐగా ఉద్యోగోన్నతి సాధించారు. ఎం.ధనలక్ష్మి చిరంజీవి తల్లిదండ్రులకు జన్మించిన మొదటి కుమార్తె ఎం పూర్ణ చంద్రిక, 2023 ఎస్ఐ పరీక్షలలో 218 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఎంపికయ్యారు. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎం పూర్ణ చంద్రిక 2014 బ్యాచ్ కి చెందినవారు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే తల్లి మృతి చెందడంతో పెదనాన్న ప్రసాద్ ,పెద్దమ్మ సుబ్బమ్మ చేరదీసి చదివించారు. ఇంటర్ విద్యాభ్యాసం పూర్తికాగానే రమేష్‌తో వివాహమైంది. వీరికి ఒక అమ్మాయి ఇందుప్రియ , అబ్బాయి హర్షవర్ధన్ ఉన్నారు. అబ్బాయి తొమ్మిదవ తరగతి, అమ్మాయి ఆరవ తరగతి చదువుతున్నారు. భర్త రమేశ్, అత్త సరోజమ్మ ప్రోత్సాహంతో చదువు కొనసాగిస్తూ జీవితం సాగిస్తోంది. మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తూ సెలవు పై సంవత్స రం పాటు కాకినాడ లోని శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్నారు. ఎస్ఐగా ఎంపిక కావడంతో పలువురు అభినందించారు.

ఎం పూర్ణ చంద్రిక

వైయస్ఆర్ యువజన విభాగం క్యాలెండర్లు ఆవిష్కరణ

వైఎస్ఆర్ యువజన విభాగం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ :వైయస్ఆర్ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి రూపొందించిన నూతన సంవత్సరం 2024 క్యాలెండర్లను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తిరుపతిలోని తమ స్వగృహంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రి చేయటమే లక్ష్యంగా యువజన విభాగం పనిచేయాలని పిలునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. రాష్ట్రంలోని యువతలో ప్రతిభను వెలికితీసి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర'ను చేపట్టిందన్నారు. గ్రామ స్థాయి నుండి జరిగే ఈ పోటీలలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యువజన విభాగం నాయకులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యువతకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని, జగనన్న పాలనలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని యువత జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్షా నలభై వేలమందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని వర్గాల ప్రజలకి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైసిపిని మరో సారి అధికారంలోకి తీసుకురావటానికి యువజన విభాగం మరింత కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు హేమంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జంపాల రాజేష్,ముని కుమార్, శివకృష్ణ యాదవ్,అనిల్, రాధాకృష్ణ, లవ కుమార్, వినోద్, నిఖిల్, సందీప్ పాల్గొన్నారు.

లిడ్ క్యాప్ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- ఇప్పటికైనా అధికారులు స్పందించాలి
- భూ పరిరక్షణ కమిటీ డిమాండు

కూల్చివేతకు గురైన అక్రమ కట్టడాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రేణిగుంట మండల పరిధిలోని లిడ్ క్యాప్ భూముల్లో అక్రమ నిర్మాణాలను లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ నేతలు, దళిత సంఘాల నాయకులు కలిసి కూల్చి వేశారు. దళితుల కోసం కేటాయించిన భూమిలో కబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న సమాచారంతో సోమవారం అక్కడికి చేరుకున్న పిసిసి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు, రూరల్ తహశీల్దారు సుబ్రహ్మణ్యంకు సమాచారం అందించారు. తహశీల్దారు ఆదేశాలతో వీఆర్వో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ పి సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతోకాలంగా భూ కబ్జాదారులు ఈ భూమిపై కన్నేశారని, వరుస సెలవులు కావడంతో అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. లీడ్ క్యాప్ భూముల పరిరక్షణకు చుట్టూ కంచె నిర్మాణం చేపట్టాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. చిట్టిబాబు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతో ఆక్రమణ దారులు తరచూ భూ కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి దళితులకు కేటాయించిన లీడ్ క్యాప్ భూముల పరిరక్షణకు కంచె నిర్మాణం చేపట్టాలని అధికారులను డిమాండు చేశారు. మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, బాబు జగ్జీవన్ రామ్ భవన్ కమిటీ ఉపాధ్యక్షుడు మాసారపు గోపి, కాటయ్య, గంగాధరం, వివిధ దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

పీఎంఏవై ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి -వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మించిన ఇళ్లను సెంట్రల్ మానిట రింగ్ సభ్యులు బుధవారం పరిశీలిం చారు. కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై ద్వారా నిర్మించిన ఇళ్లకు పీఎంఏవై బోర్డులను ఏర్పాటు చేస్తున్నారా? లేదా విజయవాడ విజిలెన్స్ డిఈ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ప్రభుత్వ గృహాలను ఏర్పాటు చేస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం నిబంధనలో పాటిస్తోందా? లేదా? అనే ఉద్దేశంతో పరిశీలించారు. ఈ పరిశీలనలో హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఈ ఈ మోహన్ రావు, డి జహీర్ ఖాన్ ఏఈ మురళి ఉన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి - తిరుమల తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్నం, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కపా సాగర్, కె.సురేష్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, భారాస ఎంపీ కవిత మలోత్ లు స్వామివారి సేవలో పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించుకొని మొక్కు లు చెల్లించారు.దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఏర్పేడులో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం

మంగళంలో మైక్ సెట్లను అందిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

ప్రజాశక్తి - ఓజిలి : మండలంలోని పలుచోట్ల ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చర్చిలన్ని క్రైస్తవులతో కిటకిటలాడాయి. చర్చిలో పాస్టర్ రాజరత్నం, డాక్టర్ అంకయ్య దైవ సందేశాన్ని అందించారు.ఓజిలి సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్ వద్ద సోమవారం క్రీడా కార్యక్రమా లు నిర్వహించినట్లు తెలిపారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని జె సిలువ ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాంతి బాబు మిర్చి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తు బోధనలు వివరించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వెంకీ, కమిటీ మెంబర్లు జితేంద్ర, మురళి, మంగారావు, కృపాకర్ నాయుడు, కిషోర్ దివాకర్ పాల్గొన్నారు.

గూడూరు టౌన్:గూడూరు లోని సార్వత్రిక క్రైస్తవ ప్రార్ధన మందిరంలో పాస్టర్ డానియేల్ వులా రవి కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సౌత్ఆంధ్ర లూథరన్ చర్చిలో పాస్టర్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ నగర్ లోని హోసన్నా ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనం గా నిర్వహించారు. చిన్నారులు ఆలపించిన క్రీస్తు గీతా లు అందరిని అలరించాయి.

పుత్తూరు టౌన్ : స్థానిక ఎన్జీవో కాలనీలోని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ పాస్టర్ సెల్వం, ఎన్టీఆర్ కాలనీలోని కింగ్ ఆఫ్ కింగ్ చర్చిలో పాస్టర్ జోన పాల్. అబ్రహం చర్చ్‌లో పాస్టర్ ఆర్ముగం, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం. పుత్తూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జయప్రకాష్ పేద మహిళలకు సొంతంగా చీరలు, కేటి ప్రసాద్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, కే విజయ్ కుమార్, కె జీవన్ బాబు, జోజి, ఐజాక్, మహిళలు యువకులు పాల్గొన్నారు. .

తిరుపతి (మంగళం): తిరుపతి నగర పరిధి కెబి లేఔట్ లోని షెకీనా చర్చిలో పాస్టర్ అరుల్ అరసు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు రెండు ఆరాధనలు చేశారు. క్రిస్మస్ గీతాలు, బైబిల్ పఠనం, పిల్లల నృత్యాలు, నాటికల ద్వారా యేసు క్రీస్తు జనన దృశ్యాలను ప్రదర్శించారు. ఈ ఆరాధనల్లో వందలాదిమంది క్రైస్తవులు, క్రైస్తవేతరులు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ కేకులను కట్ చేసి పంచి పెట్టారన్నారు.

ఏర్పేడు : క్రిస్మస్ సందర్భంగా ఏర్పేడు మండలం లోని ఇసిఐ చర్చిలో నిర్వహించిన ప్రార్థనలలో రష్ ఆసుపత్రి అధినేత, ఎంఎల్సి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మహిళలకు చీరలు, పురుషులకు ఫాంట్, షర్ట్‌లు దాదాపు 100 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో వైసిపి మండల అధ్యక్షుడు కునాటి రమణ యాదవ్, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు, నలపాలెం శివయ్య, డాక్టర్ వెంకటాద్రి, చర్చ్ ఫాదర్, పాస్టర్ ఆల్బర్ట్ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రిస్టియన్ సోదరీ సోద రులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళం పరిధిలోని ప్రార్థన మందిరాలకు చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి దాదాపు 20 చర్చిలకు 25వేల రూపాయలు విలువ చేసే మైక్ సెట్ లు, గోడ గడియారాలు, ప్రతి ప్రార్థన మందిరానికి 10 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మంగళం డివిజన్ వైసిపి అధ్యక్షులు ప్రళయ కావేరి నారాయణరెడ్డి, తిరుమల్ నగర్ పంచాయతీ బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు, రణధీర్ పురం పంచాయతీ బాధ్యులు పీఎం లక్ష్మీనారాయణ, సప్తగిరి కాలనీ పంచాయతీ బాధ్యులు అశోక్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచి మల్లెమొగ్గల ఉమాపతి, వార్డు మెంబర్లు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: మండలంలోని ఏకొల్లు దొరవారిసత్రం, కుప్పారెడ్డి పాలెం, రామారెడ్డి కండ్రిగ, నెలబల్లి, తదితర లూథరన్ చర్చిలలో వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. దొరవారిసత్రం చర్చిలో స్థానిక పాస్టర్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు డి జయంత్ కుమార్, బోధకులు విజయ్ కుమార్, ప్రతాప్ మైఖేల్ పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: క్రిస్మస్ సందర్భంగా చర్చిల్లో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తాటితోపన్న వేలాయుధం చర్చిలో ప్రార్థన నిర్వహించి, పాస్టర్ వేలాయుధం చేతుల మీదుగా అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు. సింగాలగుంట సమీపంలోని సఖిల చర్చి వద్ద సీనియర్ పాస్టర్ అరుల్ అరుసు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పేదలకు అన్నదానం నిర్వహించారు. వెస్ట్ చర్చ్, జగన్మోహన చర్చ్, ఈస్ట్ చర్చి లతో పాటు నగరంలోని వివిధ చర్చలలో క్రిస్టియన్ సోదరీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అన్నదానాలు చేపట్టారు. చర్చలన్నీ విద్యుత్ దీపాల అలంకరణలతో సుందరంగా అలంకరించారు.

బాలాయపల్లి : మండ లంలో ని గొట్టికాడు గ్రామ ప్యారిష్ నిండలి గ్రామంలోని లూథరన్ చర్చిలో రవి పాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటలతో పాటలతో నృత్యాలు చేస్తూ ఆలరించారు. అనంతరం క్రీస్తు జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదంరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ముని వెంకటమ్మ సోమవారం ఆకస్మాత్తుగా మృతి చెందారు. టీడీపీ నాయకులు ఆమె మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, టివి రవి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటాచలం, నవీన్, ఆదిల్, సుబ్బన్న, మంజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ మండలాధ్యక్షులుగా గుణశేఖర్

ప్రజాశక్తి-యాదమరి: ఎస్‌టీయూ కార్యవర్గ మండలశాఖ అధ్యక్షులుగా ఎం.గుణశేఖరన్ ఎన్నికైయ్యారు. సోమవారం చిత్తూరు ఎస్టీయూ కార్యాలయంలో మండలశాఖ కార్యవర్గ ఎన్నికలు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు గంటా మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. అధ్యక్షులుగా ఎం.గుణశేఖరన్, ప్రదాన కార్యదర్శిగా ఎం.రమేష్, గౌరవ అధ్యక్షులుగా బాషా, జిల్లా శాఖ కౌన్సిలర్లుగా మధన్‌మోహన్‌రెడ్డి, సుబ్రమణ్యం పిల్లె, గణపతి, రంగనాధం, ఓబుల్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా మణిరెడ్డి, మహిళా కార్యదర్శులుగా లోహితానందవల్లి, ఉమ, గౌరి, ప్రమీల కుమారి, మోహన, అదనపు కార్యదర్శులుగా జయచంద్ర, గోవిందస్వామి, తారకనాద్, దయ, మహేష్,అసోసియేట్ అధ్యక్షురాలుగా కల్పలత, మురళీధర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.

చంద్రబాబు సీఎం కావాలని పూజలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: చంద్రబాబు సీఎం కావాలని మండలంలోని అప్పిరెడ్డికండిగలో సోమవారం ఓంశక్తి మాతమ్మకు పలువురు మహిళా టీడీపీ నేతలు పూజలు చేశారు. మహిళా నేతలు శాంతి, మమత, కొండమ్మ, జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బుల్లెట్ శ్రీనివాసన్‌కు ఘన నివాళి

అన్నదానం చేస్తున్న బుల్లెట్ సురేష్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్ తండ్రి బుల్లెట్ శ్రీనివాసన్ 24వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక కనికట్టు వీధిలోని బుల్లెట్ సురేష్ కార్యాలయం ఎదుట శ్రీనివాసన్ చిత్రపటానికి చిత్తూరు ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు, వైకాపా నాయకులు, కార్పొరేటర్లు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.

జీజేఎం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జీజేఎం 2024 క్యాలెండర్‌ను జీజేఎం చారిటబుల్ ట్రస్ట్ అధినేత గురజాల జగన్మోహనాయుడు, టిపిపి నాయకులు కోదండయాదవ్, మోహన్‌రాజ్, జీజేఎం ట్రస్ట్ ప్రతినిధి గురజాల చెన్నకేశవనాయుడులు సోమవారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని జీజేఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీజేఎం ట్రస్ట్ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గురజాల జగన్మోహన్‌నాయుడు

ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

ప్రజాశక్తి -ఏర్పేడు : ట్రాక్టరులో వెళుతూ ప్రమాద వశాత్తు బోల్తా పడటంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన సోమవారం మండ లంలో చోటుచేసుకుంది. ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామా నికి చెందిన రైతు కొమ్మిశెట్టి కృష్ణయ్య ట్రాక్టర్లో కుక్కల గుంట రోడ్డు నుంచి గుడిమల్లం వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ కృష్ణయ్యపై పడింది. వైద్యం కోసం కృష్ణయ్యను రేణిగుంట అమర హాస్పిటల్‌లో చేర్చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. మృత దేహానికి శ్రీకాళహస్తి ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం గుడిమల్లంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఏర్పేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి - ఓజిలి : అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెద్దపరియ గ్రామంలోని అరుంధ తి వాడలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు..పారిచర్ల చెంగమ్మ (50) వివాహిత భర్త లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇరుగు పొరుగువారు చెంగమ్మ ఇంటి నుంచి బయటకు రాకపోవడంతో ఆమె ఇంటి దగ్గరికి వెళ్లి పరిశీలిం చగా ఆత్మహత్య చేసుకుని విగత జీవిగా ఉండడం గమనించి పోలీసులకు సమాచారం తెలిపారు. సమాచారం తెలుసుకున్న నాయుడుపేట రూరల్ సీఐ వైవి సోమయ్య, ఏఎస్ఐ రాధమ్మ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పారిచర్ల చెంగమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయుని మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయులు మృతి చెందిన సంఘటన పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం దిగుమత్యంలో చోటు చేసుకుంది. తవణంపల్లె మండలంలోని పట్నం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ విధులు చేపడుతూ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల యూటీఎఫ్ సంఘ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CUM JFCM OF NAGARI
O.S. No. 97 / 2021
BETWEEN:-
ANDHRA BANK NOW UNION BANK OF INDIA, NAGARI BRANCH REPRESENTED BY ITS SENIOR BRANCH MANAGER
..... PLAINTIFF
And:-
1. S. PORKODI
2. D. JAYACHANDRA REDDY
...DEFENDANTS
SUIT SUMMONS TO THE 1ST DEFENDANT
TO
1st DEFENDANT
S. PORKODI, W/O N. SELVAM,
D.NO: 8-302,
ANAM LALITHA STREET,
NAGARI TOWN, POST & MANDAL,
CHITTOOR - DISTRICT, A.P.
Please Take Suit Summons that the above suit is posted for your Appearance On: 29-12-2023 at 10.30A.M. before the Hon'ble Junior Civil Judge Court, Nagari. If you failed to appear before the above said Court ON:29-12-2023 at 10.30 AM the Matter will be decide on Exparte.
BY ORDER OF THE COURT.
H. VENKATRAJU, M.A.B.L
ADVOCATE FOR PLAINTIFF
PUTTUR - 517583